ప్రజాశక్తి

శుక్రవారం 14 ఫిబ్రవరి 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



## కొనసాగుతున్న 'గడప గడపకు ..

**ప్రజాశక్తి-నెల్లూరు :**రూరల్ నియోజకవర్గ పరిధిలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి నిర్వహిస్తున్న గడప గడపకు కార్యక్రమం గురువారం నాటికి 32వ రోజు చేరుకుంది. మాదరాజుగూడూరు గ్రామం ప్రజలు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ తాను నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకుంటున్నామని, సమస్య తీవ్రతను బట్టి అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తే ప్రజల వాస్తవిక సమస్యలు తెలుస్తాయని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇచ్చిన స్ఫూ ర్తితో తాను ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ముచ్చటగా మూడోసారి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి భారీ మెజార్టీ ఇచ్చిన రూరల్ ప్రజలకు రుణపడి ఉంటామన్నారు

# పౌల్ట్రీ పరిశ్రమపై బర్డ్ ఫ్లూ పంజా..!

**రాష్ట్ర వ్యాపితంగా పౌల్ట్రీ పరిశ్రమపై బర్డ్ ఫ్లూ పంజా కొనసాగుతోంది. సముద్ర తీర ప్రాంతాల్లో ఇటీవల కాలంలో ఈ వైరస్‌కారణంగా పెద్ద ఎత్తున నష్టపోయారు. జిల్లాలో పౌల్ట్రీ పరిశ్రమ దాదాపుగా తుడిచిపెట్టుకు పోయినట్లు వ్యాపారులు చెబుతున్నారు. జిల్లా వ్యాపితంగా చిత్తూరు నుంచి పెద్ద ఎత్తున దిగుమతి చేసుకుంటున్నారు. ఇక్కడ నుంచి కోడిగుడ్లను సైతం ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లనీయడం లేదు. ధరలు మాత్రం సాధారణంగా ఉన్నప్పటికీ బర్డ్‌ఫ్లూ భయంతో వ్యాపారులకు కొంత నష్టం జరుగుతోంది. నెల్లూరు పౌల్ట్రీ పరిశ్రమ రైతులు మాత్రం ఇప్పట్లో కోలుకునే పరిస్థితి కనిపించడం లేదని, ఎస్ఎస్ చికెన్ అధినేత ఆదినారాయణ తెలిపారు.**

- నెల్లూరులో కోలుకోలేని దెబ్బ
- చిత్తూరు నుంచే దిగుమతి
- వైరస్‌తో ఇబ్బంది లేదంటున్న ప్రభుత్వం

**ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి**

జిల్లాలో డిసెంబర్ నుంచి బర్డ్‌ఫ్లూ ఉంది. జిల్లాలోని విడవలూరు, ఉదయగిరి, కలిగిరి, ఆములూరు, దామరమడుడు, బుచ్చిరెడ్డిపాళెం, గూడూరు, తలమంచి, ప్రాంతాల్లో బ్రాయిలర్,, లేయర్ కోళ్లను పెంచుతున్నారు. ఎన్నో ఏళ్లుగా కోళ్ళ,, కోడి గుడ్ల వ్యాపారాలు సాగిస్తున్నారు. తీర ప్రాంతాల్లో వలస పక్షులు రావడం, అవి చేసే మల,మూత్ర విసర్జన కారణంగానే బర్డ్‌ఫ్లూ వైరస్ వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా నేలపట్టుతోపాటు, నెల్లూరు సముద్ర తీర ప్రాంతాల్లో వీటి రాక ఎక్కువగా ఉండడంతోనూ , తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలోని కొల్లేరు సరస్సు ప్రాంతాల్లో రావడంతో అక్కడ ఈ వైరస్ వ్యాపించినట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ నుంచి నెల్లూరు జిల్లాలో ఉన్న బ్రాయిలర్, లేయర్ కోళ్లను పెంచారు. నాటు కోళ్ల పై తీవ్రమైన ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. ఉదయగిరి ప్రాంతంలో సుమారు లక్ష కోళ్లు, దామరమడుగు ఎస్ఎస్ చికెన్‌కు సంబందించి పెంచుతోన్న కముజు పిట్టలు 40 వేల వరకు చనిపోయాయి. గతంలో బ్రాయిలర్, లేయర్ కోళ్లకు ఇన్సూరెన్స్ ఇచ్చేవారు,. ప్రస్తుతం వాటిని తొలగించడంతో ఈ వ్యాపారంలోని అనేక మంది రైతులు పెద్ద ఎత్తున నష్టపోయినట్లు తెలిసింది. ప్రస్తుతం జిల్లాలో దాదాపు కోళ్ల ఉత్పత్తి నిలిచిపోయినట్లు తెలిసింది. తలమంచి, గుడూరు ప్రాంతాల్లో లేయర్ కోళ్లను పెంచడంతోపాటు, గుడ్లను ఎగుమతి చేసేవారు. ప్రస్తుతం అది కూడా దెబ్బతిన్నట్లు తెలిసింది. కృష్ణా, పశ్చిమ గోదావరి నుంచి గతంలో కోళ్ల జిల్లాకు వస్తుండగా అది కూడా ప్రస్తుతం నిలిచిపోయాయి. అక్కడ బర్డ్‌ఫ్లూ ఉన్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో కోళ్ల ఉత్పత్తి లేకపో వడంతో ఇతర ప్రాంతాలపైనే ఆధారపడుతున్నారు.

### చిత్తూరు నుంచే దిగుమతి..!

నెల్లూరు జిల్లాకు ప్రస్తుతం చిత్తూరు జిల్లా నుంచే అత్యధిక శాతం కోళ్ళు దిగుమతి చేసుకుంటున్నారు. ప్రతి రోజూ చిత్తూరు, కృష్ణగిరి, గంగాధర్‌నెల్లూరు, పుంగనూరు ప్రాంతాల నుంచి నెల్లూరుకు 40, నుంచి 50 వేల కోళ్లు దిగుమతి చేసుకుంటున్నారు. ఆదివారం ఒక్క రోజు మాత్రం లక్ష కోళ్లు వస్తున్నాయి. ధరలు కొంత కాలంగా కేజీ బ్రాయిలర్ రూ.210-220 మధ్యలోనే ఉంటున్నాయి. ధరలు అదుపులో ఉన్నప్పటికీ ప్రస్తుతం బర్డ్‌ఫ్లూ భయం వినియోగదారుల్లో ఉంది. ఈ పరిణామాలతో కొంత వ్యాపారుల దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం మాత్రం బర్డ్ ఫ్లూవల్ల ఎలాంటి ఇబ్బంది లేదని, కోడి మాంసం, గుడ్లు ఉడకపెడితే ఎలాంటి నష్టమూ లేదని అధి కారులు చెబు తున్నారు. ధరలు కొంత కాలంగా అటు, ఇటుగా ఉన్నప్పటికీ ప్రస్తుతం వైరస్ భయంతో కొంత వ్యాపారాలు తగ్గాయని చెబు తున్నారు. జిల్లాలో పౌల్ట్రీ పరిశ్రమ ఇప్పట్లో కోలుకునే పరిస్థితి మాత్రం కనిపించడం లేదని రైతులు చెబుతున్నారు.

### తీవ్రంగా నష్టపోయాం..

**ఆదినారాయణ**

నెల్లూరు జిల్లాలో ఇటీవల వచ్చిన బర్డ్‌ఫ్లూ వైరస్‌తో పెద్ద ఎత్తున నష్టపోయాం. దామరమడుగ వద్ద మా సంస్థ సుమారు 40 వేల కముజుపిట్టలు పెంచుతుండగా, ఇటీవల మొత్తం చనిపోయాయి. పూడ్చిపెట్టాం. ఉదయగిరి ప్రాంతంలో లక్ష కోళ్ల వరకు చనిపోయి నట్లు తెలిసింది. నాటుకోళ్లు ఎక్కువ సంఖ్యలో వైరస్‌తో చని పోయాయి. ప్రభుత్వం మాకు ఇన్సూరెన్స్ కూడా తొలగించింది. ఈ సమయంలో ఏ చిన్న వైరస్ వచ్చినా పెద్ద ఎత్తున నష్టపోతున్నాం. ఇప్పట్లో నెల్లూరు జిల్లాలోని పౌల్ట్రీ పరిశ్రమ కోలుకునే పరిస్థితి కనిపించడం లేదు.

## 'పిఎంఎస్ఎంఎ' సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి-నెల్లూరు :**ప్రధానమంత్రి సురక్షిత మాతత్వ అభియాన్ పథకం.(పి. యం.యస్.యం.ఎ) అమలుకు ప్రంతీ ఒక్కరూ తోడ్పడాలని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వెంగళరావు నగర్ యు.పి.హెచ్.సి వైద్యాధికారిణి డాక్టరు పి.రీనాభారతి కోరారు. గురువారం ఎన్‌బిటి కాలనీ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రతి నెల రెండు రోజుల పాటు జాతీయ స్థాయిలో జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు ప్రజలకు చేరువ చేసేందుకు కషి చేయాలని కోరారు. ప్రతి నెలలో భాగంగా ఈనెల 11 , 13 తేదీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వస్తు న్నట్లు తెలిపారు.హాస్పిటల్స్ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, జిల్లా పీ.హెచ్.పీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, అధ్యక్ష కార్యదర్శుల శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, ఏఎన్ఎం అమరావతి, సూపర్వైజర్ జయలక్ష్మి, ఆశ వర్కర్స్ గాయత్రి, మల్లేశ్వరి, భువనేశ్వరి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

**ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్**

గుడ్లూరు మండలంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు చేవూరు జెడ్‌పిహెచ్ స్కూల్లో పోషణ బి- పడాయి బి మీద ట్రైనింగ్ క్లాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అరుణ .ఎంఇఒ గోవర్ధన్ ..హెచ్ఎం శ్రీనివాసులు . ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రీ స్కూలు కార్యక్రమాల మీద వారికి ట్రైనింగ్ గురించి వివరించారు.

## నాణ్యత లోపిస్తే చర్యలు : కోటంరెడ్డి

**ప్రజాశక్తి-నెల్లూరు**

రూరల్ నియోజకవర్గం పరిధిలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కాంట్రాక్టర్లకు హెచ్చరికలు చేశారు. గురువారం ఆయన పెనుబర్తి గ్రామం, 30వ డివిజన్ ప్రాంతాలల్లో రూ. 60లక్షల వ్యయంతో రూరల్ నియోజకవర్గంలో పలు అభివద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెనుబర్తిలో ఇప్పటికే పలు అభివద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మరికొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. ఆ గ్రామంలో ఇంకా సమస్యలను గుర్తించి మరింత అభివద్ధికి కషి చేస్తామన్నారు. టిడిపి, బీజేపీ జనసేన పార్టీ నాయకలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ నిఘా నీడలో నెల్లూరు

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట

**ప్రజాశక్తి-నెల్లూరు :**నగరం,రూరల్ నియోజకవర్గ ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసు శాఖ పటిష్ట చర్యలు తీసుకొనేందుకు రంగం సిద్ధం చేసింది. ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు నగర డిఎస్‌పి పి.సింధుప్రియ ఆధ్వర్యంలో ప్రప్రథమంగా నగర పరిధి లోని పోలీసు స్టేషన్ల సిఐల సహ కారంతో డ్రోన్‌తో తనిఖీలు చేపట్టారు. నగర, శివారు, నిర్మానుష్యమైన ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మొదటి రోజు ఓపెన్ డ్రింకింగ్ పై ఉక్కుపాదం మోపుతూ 48 కేసులు నమోదు చేశారు. రెండు పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడులు చేసి 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని గుర్తించి విచారణ చేపట్టగా వారు గంజాయి విక్రయిస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేశారు. బహిరంగంగా మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట నిర్వహణ, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ప్రాంతాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టారు. జిల్లాలో ఇకపై సాంకేతికతతో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నేరాల నియంత్రించుటకు వినూత్న చర్యలకు శ్రీకారం పోలీసు వర్గాలు వెల్లడించాయి.

## ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

**ప్రజాశక్తి -గుడ్లూరు :** గుడ్లూరు ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ సుజాత డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ రజిని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కాన్పుల గది పరిశుభ్రంగా ఉండాలని వైద్య సిబ్బందిని ఆమె ఆదేశించారు ఫార్మసీ గది బాగా ఉందని ఆమె అభి నందించారు అనంతరం రికార్డులు పరిశీలించారు .ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది పనితీరుపై అడిగి తెలుసుకున్నారు ఆల్బెండజోల్ నూటికి నూరు శాతం పంపిణీ చేయ కపోవడంపై అసంతప్తి వ్యక్తం చేశారు.దోమల నివారణ కోసం తూతూ మంత్రంగా మందులు పిచికారి చేయడంపై అసంతప్తి వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని ఆమె తెలిపారు. డాక్టర్ సాయి ప్రియాంక ఆరిఫ్ ప్రసాదు పీహెచ్ఎన్ వరలక్ష్మి ఫార్మసిస్టర్ లలిత కుమారి ఉన్నారు.

## వివాహిత ఆత్మహత్య

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :**ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య కు పాల్పడిన ఘటన గురువారం చోటుచేసుకొంది. పోలీసులకు అందిన స మాచారం మేరకు ఈ ఘటనకు సంబంధించిన వివరా లిలావు న్నాయి. తోటపల్లిగూడూరు మండలం పేడూ రు గ్రామానికి చెందిన గున్నం సరిత (28) తెల్లవారుజా ము ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొంది. సరిత కు తొమ్మిదేళ్ల కిందట కోవూరు మండలం చె ర్లోపాలెం గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహమైంది. కాగా కుటుంబ కలహాల నేపథ్యంలో ఏడేళ్ల కిందట సరిత భర్తతో విడిపోయి పేడూరులో తల్లిదండ్రులతోనే వుంటోంది. ఏమైందో తెలియదు గానీ సరిత ఉరి వేసుకొ ని మతి చెందింది. మతి చెందిన సరితకు ఇద్దరు పిల్ల లున్నారు. సరిత మతితో ఇద్దరు చిన్నారులు అనాధ లుగా మిగిలారు. ఈ మేరకు పోలీసులు సరిత మతదే హాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశా లకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## ఆహార పొట్లాలు పంపిణీ

**ప్రజాశక్తి-కందుకూరు :**ఆకలికి అందరూ బంధువులే అనే నినాదంతో కుల, మతాలకతీతంగా నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాల్లో బాగంగా ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో గురువారం ఒక దాత సహాయంతో పేదవారికోసం కందుకూరులో వద్ధులను గుర్తించి వారికి ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయడంజరిగింది.ప్రతి ఒక్కరు తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సహాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది అని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్,ట్రజరర్ హఫీజ్,ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ షంషఉద్దీన్,పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాలకు అవార్డులు

**నెల్లూరు :** జిల్లాలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఐదు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లకు 2024-25 సంవత్స రానికి జాతీయ నాణ్యతా ప్రమాణాల అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించినది.ఈ అవార్డులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ వి సుజాత తన ఛాంబర్‌లో సంబంధిత వైద్య ఆరోగ్య సిబ్బందికిఅందజేశారు.జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలైన రామతీర్థం, జొన్నవాడ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లు, వింజమూరు మండలములోని ఊటుకూరు, ముత్తుకూరులోని దొరువులపాలెం, రూరల్ మండలములోని అమంచర్ల, పొదలకూరు మండలములోని ప్రభగిరి పట్నం, మొగళ్లూరు లు కేంద్ర ప్రభుత్వ జాతీయ నాణ్య తా ప్రమాణాల అవార్డులకు ఎంపికైనట్లు తెలిపారు.జిల్లా ఇమ్మునైజేషన్ అధికారిణి డాక్టర్ ఏ ఉమామహేశ్వరి, డి పి ఎం ఓ డాక్టర్ రమేష్, హెచ్ డబ్ల్యూ సి వైద్యాధికారి డాక్టర్ బ్రంహేశ్వర్ నాయుడు, డెమో కె కనకరత్నం, ఎంక్వాస్ క్వాలిటీ మేనేజర్ భరత్, అవార్డు గ్రహీతలు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**ప్రజాశక్తి -కావలి**

కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామంలో గురువారం టిడిపికి చెందిన దాసరి శ్రీనివాసులు తండ్రి దాసర కొండయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వారి నివాసానికి చేరుకొని ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న ఎంఎల్ఎ

# సాగుకు అవకాశం కల్పించండి..

## అధికారులకు దళితులు, గిరిజనులు విజ్ఞప్తి

**ప్రజాశక్తి -సైదాపురం**

దళిత, గిరిజనులు సాగచేసుకుని జీవనం సాగిస్తున్న భూముల్లో సాగుకు అవకాశం కల్పించాలని మండలంలోని సైదాపురం గ్రామానికి చెందిన గిరిజనులు, దళితులు తహశీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని గద్దలు తిప్ప వద్ద, ప్రభుత్వ భూమిలో 4 ఏళ్ల నుంచి నిమ్మ చెట్ల సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సదరు భూమిపై గత ప్రభుత్వంలో అధికారులు సాగులో ఉన్న నిమ్మ చెట్లను తీసేసి అది ప్రభుత్వ భూమి అని, దళితులు గిరిజనులు సాగు చేసు కోవడానికి వీల్లేదని నిమ్మ చెట్ల తొలగించారు. దీంతో వారు తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో నూతన ప్రభుత్వం అక్కడన్ను భూములను పరిశీలించి దళితులు, గిరిజనులు సాగు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వ భూములు సాగు చేసుకోవాలని మైనింగ్ కార్యకారపాలు జరపకూడదని తెలియజేయడంతో సాగునీరు ఆధారం లేకపోవడంతో వర్షాధార పంటలు వేసుకొని జీవనం సాగిస్తున్నామని, రెండు నెలల నుండి తమను అధికారులు ఆ పొలంలోకి వెళ్లనివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. ఆ భూమిలో సాగు చేసు కునేందుకు అవకాశం లేకపోవడంతో మం డలంలోని కమ్మవారిపల్లికి చెందిన గిరిజనుడు యాటగిరి శివయ్య ఆత్మహత్యా యత్నం చేసుకున్న విషయాన్ని వారు ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

తహశీల్దార్‌కు సమస్యను వివరిస్తున్న సాగుదారులు

### న్యాయం చేయండి..

**మల్లారపు పెంచలయ్య**

సుమారు 50 కుటుంబాలు నాలుగేళ్ల నుంచి వర్షాధార పంటలు వేసుకొని జీవనం సాగిస్తున్నాయి. గత ప్రభుత్వంలో న్యాయం జరగ లేదు. ఈ ప్రభుత్వం లోనైనా ఉన్నతాధి కారులు ప్రజా ప్రతినిధులు స్పందించి న్యాయం చేయాలి

### ఉన్నతాధికారులు స్పందించాలి

**నక్కినబోయిన వెంకటేశ్వర్లు**

గత ప్రభుత్వంలో నానా ఇబ్బందులకు గురి చేశారు, పోలీస్ కేసులు పెట్టారు ఈ ప్రభు త్వంలోనైనా ప్రజాప్రతినిధులు ఉన్నతాధి కారులు స్పందించి దళితులు, గిరిజనులకు న్యాయం చేయాలి

శంకుస్థాపన లో ఎంఎల్ఎ ఇంటూరి

## డెయిరీఫామ్ అభివృద్ధి చెందాలి : ఇంటూరి

**ప్రజాశక్తి-కందుకూరు**

పట్టణంలోని కోవూరు రోడ్డు యర్రగుంటపాలెం వద్ద నిర్వాహకులు మరిపూడి మహేంద్ర ఆహ్వానం మేరకు. శ్రీ లక్ష్మీనరసింహ డెయిరీ పామ్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు బురువారం పాల్గొన్నారు .ముందుగా నిర్వాహకులు ఎమ్మెల్యే ఇంటూరికి ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించార. ఎంఎల్ఎ మాట్లాడుతూ డెయిరీ ఫామ్ వ్యాపారం దినది నాభివద్ధి చెందాలని ఆకాంక్షించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఘట్టమనేని హరిబాబు, నాదెళ్ల వెంకట రమణయ్య, ఒబ్బవరపు మాల్యాద్రి,వడ్లమూడి సురేష్,గుర్రం మాల్యాద్రి ఉన్నారు.

## కిసాన్ మేళాను సద్వినియోగం చేసుకోండి..!

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు**

వ్యవసాయ పరిశోధనా స్థానం (నెల్లూరు)లో ఈ నెల 14 వ తేదీ కిసాన్ మేళా నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసా య శాఖ అధికారి వివి శిరీష రాణి తెలిపారు. కిసాన్ మే ళా కార్యక్రమానికి రైతులను ప్రోత్స హించేందు కోసం గు రువారం ఆమె తోటపల్లిగూడూరు మండలంలో పర్య టించారు. ఈ సందర్భంగా ఇస్కపాలెం గ్రామంలో శిరీష రాణి మాట్లాడుతూ "ఆధునిక సాంకేతిక-లాభసాటి వ్య వసాయం అనే అంశంపై ఈ కార్యక్రమం జరుగుతుందని ఆమె చెప్పారు. వ్యవసాయ శాఖ శా స్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు వరి సాగుపై స లహాలు, సూచనలు ఇస్తారని ఎంఏఓ తెలిపారు. రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కిసాన్ మేళా కార్యక్రమంలో పాల్గొని ఆధునిక సాంకేతికతో పా టు లాభసాటి వ్యవసాయంపై అవగాహన పెంచుకొని అభివద్ధి చెందాలని శిరీష రాణి సూచించారు. రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కిసాన్ మేళాలో మండలంలోని అన్ని గ్రామాలకు చెంది న రైతులు పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసా య అధికారి శిరీష రాణి కోరారు.

శిరీష రాణి

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

## కలెక్టర్ ఓ ఆనంద్, ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

జిల్లా కలెక్టర్ అనంద్‌తో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

**ప్రజాశక్తి-కందుకూరు :**సిఎం నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం సందర్భంగా ఈనెల 15న కందుకూరులో పర్యటించనున్నారు.ఈ నేపథ్యంలో ఏర్పాట్లు పటిష్ఠంగా ఉండాలని కలెక్టర్ ఓ ఆనంద్, ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ ఓ. ఆనంద్‌తో కలిసి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి దిగే హెలిప్యాడ్ ప్రాంతాన్ని, వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ శంకుస్థాపన ప్రాంతం, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగే దూబగుంట ప్రాంతం, పట్టణంలోని వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయంలో జరిగే సభా ప్రాంగణం తదితర పనులను జిల్లా ఎస్పీ కష్ణకాంత్, సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ లతో కలిసి పర్యవేక్షించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ ముఖ్యమంత్రి హెలిపాడ్ దిగినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు ఎటువంటి చిన్న సమస్య కూడా తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాల న్నారు. డిఎస్పి బాల సుబ్రమణ్యం మున్సిపల్ కమిషనర్ కే అనూష, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు...

### సిఎం పర్యటన వివరాలు వెల్లడి

ఈనెల 15న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరు పర్యటన దష్ట్యా అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కష్ణ కాంత్, ఎం ఎల్ ఎ ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, కందుకూరు సబ్ కలెక్టర్ టి శ్రీ పూజ, ఇతర శాఖల అధికారులతో కలసి కందుకూరు పట్టణం లో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలైన టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిపాడ్, దూబగుంట మెటీరియల్ రికవరీ ఫెసిలిటి సెంటర్, దూబగుంట గ్రామం, వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణ లను అడ్వాన్స్ సెక్యూరిటీ లయెజాన (ఎఎస్‌యల్) నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన షెడూలన్ను వెల్లడించారు.

అధికారులకి సూచనలు చేస్తున్న కలెక్టర్ అనంద్

## నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తాం..

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పట్టణానికి రానున్న సిఎంకు నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని కోరతామని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. నాగేశ్వరరావు మాట్లా డుతూ కందుకూరు నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలైనా కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలపటం, రాళ్లపాడు ప్రాజెక్టుకు సోమశిల నుంచి నీరు ప్రవహించే కెజియన్ కాలువ వెడల్పు, గుడ్లూరు మండలం చిన లాటిరివు గ్రామంలో హార్టికల్చర్ కాలేజీ నిర్మాణము, కందుకూరు పట్టణానికి నార్త్ బైపాస్ మంజూరు, పురపాలక సంఘంలో పౌలిక వసతుల కల్పనపై నియోజకవర్గ అభివద్ధి కొరకు కావలసిన నిధులపై ముఖ్య మంత్రివర్యులకు వినతిపత్రం అందజేయనున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు ఉన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు



శుభ్రంగా , విశాలంగా కనిపిస్తున్న కందుకూరులోని రోడ్లు

### సిఎం రాక నేపథ్యంలో..

## ఆగమేఘాలపై పనులు

**ప్రజాశక్తి-కందుకూరు**

పట్టణం ప్రజలు ఆశ్చర్య పోతున్నారు. సిఎం వస్తున్నారన్న కారణంతో కందుకూరు పట్టణంలోని రహదారులల గుంతలని పూడిపించారు. రోడ్డు వైపు ఉన్న మట్టి అంతా శుభ్రం చేశారు. సిఎం 6 నెలలకు ఒకసారి కందుకూరు వస్తే అంతా బాగుంటుంది అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. రోడ్ల పక్కన ఉన్న మట్టి మొత్తం తొలిగించారు. ఎప్పడు తొలిగించని చెత్తను క్లీన్ చేశారు. కింద అధికారి నుంచి పై అధికారి వరకు పని చేస్తూ కనిపించారు.

## అపరిచిత వ్యక్తులతో అప్రమత్తం

**ప్రజాశక్తి-కోవూరు** :సాంఘిక సంక్షేమ బీసీ వసతి గృహంలో చదివే విద్యార్థినులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కోవూరు సిఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ సముదాయంలో బుధవారం రాత్రి ఆయన విద్యార్థినులతో ప్రత్యేకంగా పలు విషయాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా వసతి తరగతి విద్యార్థులు ప్రస్తుతం విద్యార్థి జీవితానికి పునాది వంటిదని, ఈ సమయంలో కేవలం చదువుపైనే దృష్టి పెట్టాలన్నారు. ఇటీవల కాలంలో కొన్ని ప్రాంతాల్లో మహిళలకు, బాలికలకు మాయమాటలు చెప్పి వారిని లోబరుచుకునే వారు ఉన్నారన్నారు. ఎప్పుడు కూడా ఒకరు చెప్పే మాయమాటలను నమ్మెద్దని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సూచించారు. మనం ఏ లక్ష్యంతో ఈ వసతి గృహంలో చేరామో ఆ లక్ష్యాన్ని నెరవేరుస్తూ తల్లిదండ్రుల ఆశయాలను అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎవరైనా మిమ్మల్ని ఇబ్బంది చేస్తే వెంటనే 112 నెంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీస్ శాఖ మీకు రక్షణగా ఎల్లవేళల ఉంటుందన్నారు. అదేవిధంగా సెల్‌ఫోన్లో మాట్లాడే విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులతో తప్ప ఎవరితోనూ సెల్‌ఫోన్లో సంభాషించ రాదన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రంగనాథ్ గౌడ్ ఇటీవల జరిగిన పలు సంఘటనలను విద్యార్థులకు వివరించి వారికి అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న సిఐ

## ఉపాధిహామీ పనులు కల్పించాలి

**ప్రజాశక్తి-అనంతసాగరం**:పంచాయతీలో ఉపాధి హామీ పనులు కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఉపాధి హామీ కూలీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ పనులు పూర్తయ్యాయి. వ్యవసాయ కార్మికులకు పనులు లేక అల్లాడుతున్నారు.పంచాయతీలో ఉపాధి పనులు చాలా తక్కువగా పెట్టడం జరిగిందని తెలిపారు. మున్సి ముంది అయితే ఈ సంవత్సరం మొత్తం కుటుంబాలకు సరాసరి 20రోజులు కూడా పని కల్పించలేదన్నారు. ఓ పక్క ఉపాధి కూలీ పనిదినాలు పెంచాలని ప్రభుత్వాలు అంటున్నా గ్రామాల్లో కూలీలకు ఉపాధి పనులు కల్పించక పోవడం దారుణం అన్నారు. అనంతసాగరం గ్రామ పంచాయతీలోని కూలీలకు అలాగే మండలం లోని అన్ని పంచాయతీల లో కూలీలకు వ్యవసాయ పనులు లేని కారణంగా ఉపాధి హామీ పనులు పెట్టాలని కోరారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ కంటే ప్రసాద్ కు సిపిఎం నాయకులు ఉపాధి హామీ కూలీలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఏపీఓ దయాసాగర్ ను సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించారు. అనంతసాగరం పంచాయతీలోని కూలీలకు త్వరలో పనులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి జక్కరయ్య నాయకులు నాగులూరు వెంకటేష్, చష్మ, హాబీబ్, కౌసర్, ఫాతిమా, రేష్మ, బీబీజాన్, రజాక్, సమద్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఎం మండలకార్యదర్శి అన్వర్

## మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

**ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం**:ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉండే బుచ్చిరెడ్డిపాలెం వైఎస్ఆర్ సెంటర్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఇనుగూరు బాలయ్య కోరారు.బుచ్చిరెడ్డిపాలెం పట్టణం నగర పంచాయతీ కావడంతో దిన దిన అభివృద్ధిగా రూపుదిద్దు కుంటుం దన్నారు. దీని కారణంగాప్రతిరోజూ స్థానిక మండలమే కాకుండా సంఘం మండలం నుండి, దగదర్తి మండలం నుండి అవసరాల నిమిత్తం ప్రజలు బుచ్చిరెడ్డిపాలెం కు రాకపోకలు జరుగుతున్నాయని తెలిపారు. దీంతో వేలాదిమంది బుచ్చిరెడ్డిపాలెంకు ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. పయాణికులలో మహిళలు అధిక శాతం లో ఉండడం వల్ల వారు పలు ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తు చేశారు. ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వ కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవ తీసుకుని ముంబై రోడ్డు కు ఇరువైపులా సులభ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేయాలని కోరారు. ఇవి కాకుండా వేసవికాలంలో పలుచోట్ల మంచినీటి చలివేంద్రాలు ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ అవి సక్రమంగా ప్రయాణికులకు అందుబాటులో లేక మంచినీటి కొరత ఎక్కువగా ఉంటుందన్నారు. బస్టాండ్ సెంటర్లో పలుచోట్ల మంచినీటి కుళాయిలను ఏర్పాట్లు చేస్తే ప్రజల దాహాన్ని తీర్చవచ్చని స్థానిక అధికారులను కోరారు. అంతేకాకుండా జీవనోపాధి కోసం చిరు వ్యాపారులు సైతం మౌలిక వసతులు లేకుండా తీవ్రవస్తులు పడుతున్నారని గుర్తు చేశారు. వీరిని దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతులైన మరుగుదొడ్లు, తాగునీటి వసతులు కల్పించాలని కోరారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడొద్దు

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**: రకరకాల కోర్సులు పేరుతో తల్లిదండ్రులను మానసికంగా ఇబ్బంది గురిచేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు బలవుతున్నారని ఆంధ్ర విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మహంత్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మొన్న అనంతపురం, నేడు విశాఖప ట్నంలో నారాయణ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమైన విషయమని, దీనికి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న పొంగూరు నారాయణ బాధ్యత వహించాలన్నారు. ఫీజుల పేరుతో, చదువుతో పేరుతో విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తూ విద్యార్థులను మానసికంగా ఇబ్బంది పెడుతూ ఆ విద్యార్థులు అత్మహత్య చేసుకుంటున్నారన్నారు. ఈ ఆత్మహత్యలకు ఎవరు కారణమన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతూ ఉంటే ప్రభుత్వం పట్టించు కోకపోవడం ఎంతవరకు సమంజసమని, కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం కొమ్ము కాస్తుందని, తక్షణమే విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నారాయణ ఆత్మహత్యలకు బాధ్యత వహించి మంత్రి నారాయణ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ఆక్రమణదారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

**ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం**

పట్టణంలోని నెల్లూరు ముంబయ్ జాతీయ రహదారికి, చెన్నూరు రోడ్డుకు ఇరువైపులా రోడ్డు స్థలాన్ని ఆక్రమించి వ్యాపారాలు చేసుకుం టున్న చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.పట్టణంలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలువలను ఆక్రమిం చుకొని వ్యాపారాలు చేయడం పలు ట్రాఫిక్ సమస్యలకు దారితీస్తుందని తెలిపారు. ముఖ్యంగా చెన్నూరు రోడ్డు బస్టాండ్ సెంటర్లో ప్రజలకు, వాహనదా రులకు రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ ఆక్రమణల తొలగింపులు చేపట్టినట్లు తెలిపారు.చిరు వ్యాపారులను ఆర్టీసీ బస్టాండ్ లోకి వెళ్లి వ్యాపారాలు కొనసాగించాలని తెలియజేశారు. అదేవిధంగా కూరగాయల వ్యాపారులు, పూలు, మాంసం, చేపల వ్యాపారులు అందరూ కూరగాయ మార్కెట్ వద్ద తమ వ్యాపారాలు కొనసాగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రోడ్డు వెంబడి ఉండే కాలువలను దాటి రాకుండా స్థానిక వ్యాపారులు సహకరించాలని తెలిపారు.

కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి

## సచివాలయ సిబ్బందికి అవగాహన

**ప్రజాశక్తి-సీతారామపురం**

స్థానిక ఎంపీడీఓ ఆఫీసులో జెడ్‌పి డిప్యూటీ సిఇఒ మోహన్ రావు మాట్లాడుతూ, నాన్ ప్రెసిడెంట్ ఆఫ్ ఏపీ, మిక్సింగ్ సిటిజెన్స్ పీపుల్స్, ఆధార్ లేని పిల్లలు, ఇలా కొన్ని విషయాలను దృష్టిలో పెట్టుకొని గురువారం సచివాలయ సిబ్బం దితో, అవగాహన సదస్సు నిర్వహిం చినట్లు ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు. ఆధార్ లేని పిల్లల వివరా లను త్వరగా సేకరించి అధికారులకు తెలియజే యాలనీ డిప్యూటీ సిఇఒ మోహన్ రావు తెలిపారు. హౌస్ హోల్డింగ్ గురించి వాటి పనుల గురించి ఆరా తీశారు. ప్రతి ఒక్క పని కూడా సరియైన సమయానికి అప్పచెప్పాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.

# అభివృద్ధి పనుల్లో మరో ముందడుగు..

**ప్రజాశక్తి-ఉదయగిరి**

అభివృద్ధిలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మరో ముందడుగు వేశారు. మొదటిగా వింజమూరులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, చేసి వైద్యానికి మొదట ప్రాధాన్యతనిచ్చారు. రెండో అడుగుగా ఉదయగిరిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐదు కోట్లు నిధులు మంజూరు చేయించి గురువారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి కళాశాల ప్రిన్సిపల్ స్థానిక నేతలు విద్యార్థిని విద్యార్థులు, ఘన స్వాగతం పలికారు. అనంతరం భూమి పూజ కార్యక్రమాన్ని శాస్త్రోత్తకంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 8 నెలల కాలంలో తన దృష్టికి వచ్చిన అనేక సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఇంకా పరిష్కరించాల్సినవి ఉన్నాయని తెలిపారు. పాలకుడిగా కాకుండా సేవకుడిగా నిరంతరం అందుబాటులో ఉంటూ ఉదయగిరి అభివృద్ధి ప్రజల సంక్షేమం వైపు దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. నేను ఎక్కడ ఉన్నా నియోజకవర్గాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయాలన్న తపనతో ఉన్నట్లు తెలిపారు. మొదటి అడుగు వింజమూరులో డయాలసిస్ సెంటర్ రెండవ అడుగు ఉదయగిరి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐదు కోట్లు నిధులు మంజూరు చేయించి భూమి పూజ చేశానని తెలిపారు. ఇందులో మూడు కోట్ల 50 లక్షలు భవనాలకు రూ.75 లక్షలు పాత భవనాల మరమ్మతులకు మరో రూ.75 లక్షలు ల్యాబ్ టెక్నికల్ వర్క్ లాంటి వాటికి ఉపయోగించి విద్యకు ఆర్థిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని 30 మినరల్ వాటర్ ప్లాంట్స్ ను అవసరమైనచోట్ల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీటిని కూడా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. సీనియర్ నాయకులు జర్నలిస్టులు పూర్తిగా సహాయ సహకారాలు అందించి అభివృద్ధికి తోడ్పాటునందించాలని తెలిపారు. మీకు తెలిసిన విలువైన సమాచారం ఇవ్వడంతో పాటు, సూచనలు సలహాలు అందజేయాలన్నారు. అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లి పార్టీలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పి.చెంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మాజీ హౌసింగ్ సొసైటీ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి,కదిరి రంగారావు, కొట్టే వెంకటేశ్వర్లు మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, సుబ్బరాయుడు షేక్.రియాజ్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్ నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో ఎంఎల్ఎ

# అధిక వడ్డీలతో బెదిరింపులు..

**ప్రజాశక్తి-కోవూరు**

మండల పరిధిలోని గుమ్మళ్లదిబ్బ గ్రామంలో ఇటీవల కాలంలో మనీ ల్యాండ్రింగ్ కారణంగా అనేకమంది ఊరు వదిలి వెళ్లిపోవడం, ఆత్మహత్యలు కూడా చేసుకునే పరిస్థితి నెలకొందని, ఇటువంటి విషయాల పట్ల జనసేన పార్టీ బాధితులకు అండగా ఉంటుందని, జనసేన నియోజకవర్గ నేత సిహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈ మేరకు గుమ్మళ్లదిబ్బ కొత్త కాలనీ బాధితులు గురువారం కోవూరు ఎస్ఐకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఈ కొత్త కాలనీలో ప్రధానంగా గిరిజనులను ఆసరాగా చేసుకుని వారి అవసరాల నిమిత్తం డబ్బు అందిస్తూ కొంతమంది ఈ ప్రాంతానికి చెందిన వారు గ్రూపుగా ఏర్పడి నూటికి 40 రూపాయల నుంచి 50 రూపాయల వరకు వడ్డీ వస్తూ వారిని బలవంతంగా ఈ ఊబిలోకి దింపుతున్నారన్నారు. ఆదేవిధంగా కొంతమంది బాలికలను క్యాటరింగ్ పేరుతో పంపుతూ కొంతమందిని బలవంతంగా పడుపు వృత్తిలో కూడా దింపుతున్నారన్నారు. వీరికి భయపడి అనేకమంది ఇప్పటికే ఇళ్లు, ఇంటి స్థలాలు వదులుకుని వలస పోతున్నారన్నారు. గతంలో సూరిబాబు అనే వ్యక్తి ఈ మనీ ల్యాండ్రింగ్ భరించలేక ఆత్మహత్య కూడా చేసుకున్నాడన్నారు. ఇటువంటి బాధితులకు జనసేన పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఈ మనీ ల్యాండ్రింగ్ జరుపుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఎస్ఐ కోరారు. వీరిచ్చే అధిక వడ్డీలు కట్టలేక అనేకమంది తమ ఇళ్ల స్థలాలను, ఇళ్లను కూడా వీరికి దారాధత్తం. చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇటువంటి వారి దౌర్జన్యాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ తగు చొరవ తీసు కోవాలన్నారు. కార్యక్రమంలో జనసేన నేతలు మల్లికార్జున, బాబి, పవన్, మురళి, అనిల్, విజయకుమార్, మహేష్, శివ, తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ రంగనాథ్‌గౌడ్

# సమగ్ర పౌష్టికాహారాన్ని అందించాలి

**ప్రజాశక్తి-కోవూరు**

పూర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు సమగ్ర పౌష్టికాహారాన్ని అందించేలా అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ జ్యోతి తెలిపారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో పోషణ్ పడాయి బి అనే కార్యక్రమంపై గురువారం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను కూడా అందించాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి రహీమ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వం అందించే బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేయాలన్నారు. కేవలం పౌష్టికాహార లోపం కారణంగా అనేక మంది గర్భిణులు కాన్పుల సమయంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గర్భిణులు తప్పనిసరిగా పాలు, గుడ్లు, ఆకుకూరలు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా సమపాళ్లలో తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీహరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక, ప్రసూన, ప్రమీలలు పలు సూచనలు చేశారు.

మాట్లాడుతున్న ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి జె. మోహన్ రావ

## గ్రామ సచివాలయ సేవలపై సమీక్ష

**ప్రజాశక్తి-ఉదయగిరి**:గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు పలు రకాల సర్వేలపై పంచాయతీ కార్యదర్శులతో జీఎస్ డబ్ల్యు ఎస్ జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి జె. మోహన్ రావు సమీక్షించారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీఓ అప్పాజీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల ఇంతవరకు సచివాలయాలతో అందించిన సేవలు ఎంతవరకు పూర్తయ్యాయి ఇంకా ఎంత మేరకు పూర్తి కావాల్సి ఉంది అనే అంశాలపై పంచాయతీల వారీగా పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. పకడ్బందీగా నిర్వహిస్తున్న ప్రతి సర్వేలో సిబ్బంది అలసత్వం వహించరాదని పలు సూచనలు చేశారు. ఇచ్చిన ప్రతి సర్వేలో సిబ్బంది ఎప్పటికప్పుడు మండల అభివద్ధి కార్యాలయానికి తెలియపరచి సర్వేలను వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**ప్రజాశక్తి-బిట్రగుంట**: బోగోలు మండలం మండలం కుమ్మరి వీధికు చెందిన టిడిపి సీనియర్ నేత మేకల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు..అనంతరం బోగోలు మండలం కప్పరాలతిప్పలో టిడిపి పార్టీకి చెందిన గోకుల శిరీష అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

మాట్లాడుతున్న సిడిపిఒ

## అంగన్‌వాడీలకు శిక్షణ

**ప్రజాశక్తి-అనంతసాగరం**:మండలంలోని అంగన్‌వాడీ వర్కర్‌లకు రేవూరు హై స్కూల్ లో శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ శిక్షణ తరగతులలో అనంతసాగరం ఐసీడి ఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ పద్మా వతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లల కోసం పోషణ భీ పడాయి భీ అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. 13,14,15 తేదీలలో అంగన్వాడిలకు దాని పై శిక్షణ తరగతులు మూడు రోజులు నిర్వహించడం జరుగుతుం దన్నారు.అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లల కు వారికి అందించే ఆహార పోషణ తో పాటు చదువు నేర్పించా లనేదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు సూపర్‌వైజర్ నాగేశ్వరీ, సూపర్వైజర్ నాగమణి, కంప్యూటర్ ఆపరేటర్ గౌస్ బాషా, మండలంలోని అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## బ్రాందీ షాపు వద్దంటూ నిరసన

**ప్రజాశక్తి-ఎంఎస్‌పేట**:మండల పరిధిలో కొత్తగా మంజూరైన బ్రాందీ షాప్‌ను జనావాసాల మధ్య ఏర్పాటు చేశారని, జనసేన మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాషా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం పేటకు మంజూరు చేసిన నూతన బ్రాందీ షాపు పక్కనే కొన్ని కుటుం బాల వారు నివాసాలు ఉంటున్నా రన్నారు. ఆ షాపునకు దగ్గరలోని కెనరా బ్యాంకు, పోస్ట్ ఆఫీస్, పెట్రోల్ బంకు, మోడల్ స్కూల్ కు, ఠాగూర్ స్కూలుకు వెళ్లే పిల్లలు నిత్యం ఈ దారిని ఎంచుకొని ఉన్నారన్నారు. గండు వారి పల్లి గ్రామస్తులు, ఇతర గ్రామాల వారు బ్యాంకు పని నిమిత్తం ఎప్పుడూ తిరుగుతూ ఉంటారన్నారు. ఎప్పుడు మహిళలపై ఎలాంటి, అఘా యిత్యం జరుగుతుందో నని, ఈ విషయాన్ని గుర్తించి షాపును వేరే చోటికి మార్చాలని, తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిం చారు. కార్యక్రమంలోఉరుటూరు పాపయ్య, సయ్యద్ మున్నా, తదితరులు పాల్గొన్నారు.


ఆదరణ కల్పిస్తున్న జనసేన నాయకులు

## ట్రై సైకిల్ యాత్రికుడికి ఆశ్రయం

**ప్రజాశక్తి-కావలి.**:జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్.ని కలవాలనే సంకల్పంతో, కుప్పం నుంచి వెంకటేష్ అనే వికలాంగుడు మంగళగిరి పార్టీ కార్యాలయానికి ట్రై సైకిల్ యాత్ర తో వెళ్లే మార్గ మధ్యలో గురువారం కావలి జనసేన పార్టీ కార్యాల యానికి వచ్చాడు. ఈ సందర్భంగా వెంకటేష్‌కు భోజనం, రాత్రికి బస ఏర్పాటు చేశారు.జనసేన పార్టీ కావలి కార్యాల యానికి వచ్చినప్పుడు కార్యాలయం లో కోఆర్డినేటర్లు సుధీర్, బాలు, శ్రీను, వెంకటేశ్వర్లు, పవన్‌లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ

## సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాశక్తి-ఉదయగిరి**:పలు రకాల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలంటూ తహశీల్దార్‌కు ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ సూచించారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని మోచి కులస్తులకు ఎస్సీ కేటగిరి కింద కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం బాది తుడు బిక్షాల సురేష్ మాట్లాడుతూ గతంలో తహశీల్దార్లు కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చే వారన్నారు. గత కొద్ది నెలలుగా మోచి కులానికి సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు నిలిపి వేయడంతో ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాలు, చదువుకునే విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నామన్నారు.

## .షబేబరాత్‌కు సర్వం సిద్ధం

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** :ముస్లిముల పవిత్ర పండుగ షబే బరాత్ పండుగకు ముస్లిం సమాధులు, మసీదుల వద్ద సర్వం సిద్ధం చేసినట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ సర్ధార్ పేర్కొన్నారు. గురువారం అన్ని సమాదులు, దర్గాల వద్ద ఆయన పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఎక్కడా చెత్తా చెదా రాలు ఉండకుండా పారిశుధ్య సిబ్బంది జాగ్రత్త వహించాలని, బ్లీచింగ్ వేసే కార్యక్ర మాలను పర్యవేక్షించి తగిన సూచనలిచ్చారు. షబేబరాత్ పెద్దల పండుగ అని, తమ పెద్దల సమాధుల వద్దకు వెళ్లి ప్రార్థిస్తూ పూజలు నిర్వహించి అనంతరం మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని తెలిపారు. షబే బరాత్ పండుగ సందర్భంగా రాత్రంతా మసీదులలో జాగారం చేస్తూ ప్రార్థన నిర్వహిస్తారన్నారు. ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆటంకం కలగకుండా అన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు.

## దరఖాస్తు తేదీ 15 వరకు పొడిగింపు

**ప్రజాశక్తి-కావలి**

ప్రభుత్వమందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయడానికి, లబ్ధిదా రుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యుఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడువును ప్రభుత్వం ఈ నెల 15వ తేదీ వరకూ పెంచడం జరిగింది. అర్హులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కోసం దరఖాస్తులు ఈ నెల 15 లోపు అప్లై చేసుకోవాలని కావలి మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ వెల్లడించారు.

## అందుబాటులో స్టెమీ ఇంజక్షన్లు

**ప్రజాశక్తి-కోవూరు**

కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గుండెపోటుకు సంబంధించి అత్యవసర పరిస్థితిలో స్టెమీ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయని, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఆస్పత్రికి వచ్చే రోగులకు ఈ స్టెమీ ఇంజక్షన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎవరికైనా గుండెపోటు లక్షణాలు కనిపించిన వెంటనే మొదటి గంటలోనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి దగ్గరలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రానికి రోగికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా రోగికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించి 45 వేలు విలువ చేసే టెన్ ప్లస్ ఇంజక్షన్ను ఉచితంగా అందించి రోగి ప్రాణాలను ప్రాథమికంగా కాపాడేందుకు తమ వంతుగా చర్యలు తీసుకుంటా మన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని, దీనిని కోవూరు పరిసర ప్రాంత ప్రజలు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఈ క్యాక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ, హెడ్ నర్సు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరేసుకొని యువకుడు మృతి

**ప్రజాశక్తి-ఉలవపాడు**:అప్పుల బాధ తట్టుకోలేక ఫ్యానుకు ఉరి వేసుకొని యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. ఉలవపాడు గ్రామానికి పాత రైల్వే రోడ్లు కాపురం ఉంటున్న దొడ్డక శివకష్ణ (37) అప్పులు చేసి ఆ అప్పులు భరించలేక తన ఇంట్లోనే చున్నీతో ఫ్యానుకు ఉరి వేసుకొని మృతిచెందాడు. శివకష్ణ భార్య లక్ష్మీప్రసన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. ఉలవపాడు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ పి. యానాది కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గతంలో శివరామకృష్ణ చిట్స్ వేసేవాడిని గ్రామంలో పలువురికి చిట్స్ తాలూకు లావాదేవి ఉన్నాయని ఈ విషయంలో వారం క్రితం అప్పుల తాలూకా వ్యక్తులు తనపై ఒత్తిడి తేవడంతో ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలుస్తుంది.

## ఎస్‌డబ్ల్యు పిసి కేంద్రాల్లో తనిఖీ

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** :మండలంలోని కరటం పాడు ఎల్‌టిసి, ఎస్ డబ్ల్యూపీసీ, బోయలచిరువెళ్ల ఎస్ డబ్ల్యూపీసీ కేంద్రాలను ఆత్మకూరు డివిజనల్ పంచాయతీ అధికారి షేక్ నయీమ్ తాజ్ హసన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న పనుల గురించి పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. చెత్త సంపద కేంద్రాల ద్వారా పంచాయతీలకు ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టాలని వారికి సూచించారు. ఆయన వెంట విస్తరణాధికారి డేవిడ్, మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ బ్రహ్మయ్య, సర్పంచ్ లు, కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట

**ప్రజాశక్తి-బిట్రగుంట**: బోగోలు మండలం, సోమేశ్వరాపురం-క మ్మపాలెంలో శ్రీ పోతురాజు స్వామీ సమేత పోలేరమ్మ తల్లి, మహాలక్ష్మి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు కావలి నియోజ కవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు. కార్యక్రమంలో బోగోలు మండలం టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, మాజీ సోమశిల డైరెక్టర్ కండ్లగుంట మధుబాబు నాయుడు, టిడిపి నాయకులు కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, చిలకపాటి వెంకయ్య,సంజన కోటారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రుణాలను రికవరీ చేయాలి

**ప్రజాశక్తి-సీతారామపురం**:మండల కేంద్రమైన సీతారామపురంలో వెలుగు ఆఫీస్‌లో గురువారం సి.సి., విఒఎలతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు సీనియర్ మేనేజర్ జితేంద్ర, శ్రీధర్ తెలిపారు. ఇప్పటివరకు చెల్లించని, మొండి బకాయిలను త్వరగా సేకరించి వసూల్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని సీసీలకు, విఒఎలను ఆదేశించారు, రుణాలు తీసుకొని మొండి బకాయిలుగా ఉన్న వారి అందరి దగ్గర సేకరించి మాకు తెలియచేయాలనీ ఆదేశించారు.

## 17న అంగన్‌వాడీల ధర్నా

**ప్రజాశక్తి-ఉలవపాడు**:ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీల సమస్యలపై అన్ని ప్రాజెక్టు కేంద్రాల్లో ధర్నాలు చేయాలని పిలుపుమేరకు నాయకులు జి వెంకటేశ్వర్లు, జి.వి.బీ కుమార్, అంగన్వాడి నాయకులు సిహెచ్ ఇందిరా దేవి, లతా రెడ్డి, నాయకత్వంలో ఈ నెల 17వ తేదీ జరిగే ధర్నా నోటీసు సి.డి.పి.ఓ అరుణకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు వర్తింపజేయాలని, మినీ వర్కర్స్ ను మెయిన్ వర్కర్స్ గా చేస్తూ జీఓ విడుదల చేయాలని, అన్ని యాప్స్ కలిపి ఒకే యాప్ గా మార్పు చేయాలని, తదితర డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**In The Court of The VII th Addl. Motor Accident Claims Tribunal : Gudur**
**I.A.No. 217 / 2023**
**M.V.O.P.No. 101 / 2016**

**1. Gumma Chenchaiah**
**2. Gumma Bhavani**
- Petitioners/ Claiments

Vs

1. **Sk.Siddu Saheb**
and 2 others - Respondents /Respondents

**Notice**

**R1. Sk.Siddu Saheb,** S/o **Masthan Saheb,** R/o Kubadipuram, Rajupalem, Guntur Dist.
**R2. Vemula Tirumala Kumar,** S/o **Narasimha Rao,** Lorry Woner, R/o Flat No.413, 5th Floor, Ramamurthy Enclave, 7th Line, Brindavanam, Guntur City.

పై నెంబరు కేసులో పిటిషనర్లు M.V.O.P.No.101/ 2016 కేసును రెస్టోర్ చేయమని I.A.No.217 / 2023 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే28-2-2025** దిన వాయిదా ఉన్నది. ఆరోజు ఉదయం **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

**ఎస్.వెంకట రమణారెడ్డి**
**కె.నిరంజన్ కుమార్**
అడ్వకేట్స్, నెల్లూరు.

**CHANGE OF NAME**

I, **SANA SREENIVASULU REDDY** (Old Name) Son of **SANA SUBBAREDDY** resident of D.No:11-172, Near Saibaba Temple, Kaligiri Village, and Mandal, SPSR Nellore Dist. A.P. hereby declare that I have changed my name as

**SANA SRINIVASULU REDDY**
(New Name)
**Henceforth, I will be known as**
**SANA SRINIVASULU REDDY**